## క్లుప్తంగా

### ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

**కందుకూరు:** నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా మంగళవారం పలువురు నాయకులు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు మాట్లాడుతూ కరోనా మహమ్మారి విజృంభిస్తున్న సమయంలో నియోజకవర్గ ప్రజలో ధైర్యం నింపేందుకు క్వారంటైన్ సెంటర్లు, మెరుగైన వైద్యం అందించేందుకు శాయశక్తులు ఎమ్మెల్యే కృషి చేశారని గుర్తు చేశారు. గంగవరపు వెంకట్రావ్, కొండికందుకూరు, కోవూరు సర్పంచ్‌లు కుమ్మర బ్రహ్మయ్య, ఆవుల మాధవరావు, ఇంటూరి హరిబాబు, బక్కమంతుల ఓంకారం పాల్గొన్నారు.

### ఈవీఎంలపై అవగాహన



లింగసముద్రంలో మాక్‌పోలింగ్ నిర్వహిస్తున్న అధికారులు

**లింగసముద్రం:** మండల కేంద్రమైన లింగసముద్రంలోని తిరుమణిశెట్టి కోటయ్య మందిరం వద్ద మంగళవారం ఈఎంలతో మాక్‌పోలింగ్ నిర్వహించారు. వివిధ పార్టీల రాజకీయ నాయకులకు ఈవీఎం పనితీరుపై తహసీల్దార్ టి.ప్రసాద్ అవగాహన కల్పించారు. ఓటు వేసిన వ్యక్తి తమ ఓటు ఎవరికి వేశామని స్క్రీన్ మీద కనిపించే దృశ్యాలను డెమో ద్వారా రాజకీయ నాయకులకు చూపించారు. తహసీల్దార్ మాట్లాడుతూ ఈవీఎంలతో మాక్‌పోలింగ్ నిర్వహించి అవగాహన కల్పించడం వలన రాజకీయ నాయకుల్లో అబద్రతాభావం తొలగిపోతుందన్నారు.

### ఎంపీ సహకారంతో రోడ్ల మరమ్మతులు



కందులూరులో డొంక రోడ్డును బాగు చేస్తున్న పొక్లెయిన్

**టంగుటూరు:** మండలంలోని కందులూరు గ్రామంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి సమకూర్చిన పొక్లెయిన్‌తో జంగిల్ క్లియరెన్స్, చెత్త తొలగింపును మంగళవారం ప్రారంభించారు. చెరువుకొమ్ముపాలెం డొంకకు ఇరువైపులా చిల్లచెట్లను తొలగించి, గ్రామంలో ఉన్న అన్ని పొలాల డొంకలను జిల్లా గొర్రెల పెంపకందారుల చైర్మన్ బొట్ల రామారావు ఆర్థిక సహకారంతో బాగు చేస్తామని వైఎస్సార్ సీపీ నాయకులు తెలిపారు. బొట్ల సుబ్బారావు, ఎంపీటీసీ అరితోటి దొరబాబు, ఉప్పలపాటి శ్రీనివాసరాజు, పసుమర్తి సుప్రియ, బాబు, మనోజ్, బొడ్డు వేణు, భాను, బాబులు, చిరమని వేణు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



స్టడీ మెటీరియల్‌తో విద్యార్థులు

**పీసీపల్లి:** మండలంలోని పెదయిర్లపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు స్వయం కృషి సేవా సంస్థ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ పోలం లక్ష్మీ దేవి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం సంస్థ సభ్యులు షేక్ నాయబ్ రసూల్‌ను స్కూల్ సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షేక్ సుభాన్, విద్యా కమిటీ చైర్మన్ సూరా మాల్యాద్రి, ఎంపీటీసీ మైల కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

### ద్విచక్రవాహనాలు ఢీ కొని ఇద్దరికి గాయాలు



ప్రమాదంలో గాయపడిన వారిని 108 లో తరలిస్తున్న దృశ్యం

**ఉలవపాడు:** ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్రవాహనాలు ఢీ కొనడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ సంఘటన మండల పరిధిలో జాతీయరహదారి పై ఉలవపాడు ఉత్తర బైపాస్ సమీపంలో మంగళవారం రాత్రి జరిగింది. వివరాలు.. ఉలవపాడు కుచెందిన మొగిలి శ్రీను, చెంచయ్యలు ఉలవపాడుకు ద్విచక్రవాహనం పై వస్తున్న సమయంలో ఉలవపాడు నుండివీరేపల్లికి వెళుతున్న మరో ద్విచక్రవాహనం ఎదురెదురుగా ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో శ్రీను, చెంచయ్యలు గాయాలయ్యాయి.

# మాట తప్పని నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి



హెచ్‌ఎంపాడులో పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్



కనిగిరిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

● ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

**హనుమంతునిపాడు:** ఎన్నికల్లో అవ్వాతాతలకు ఇచ్చిన మాట ప్రకారం రూ.3 వేలకు పెంచి మాట తప్పని నాయకుడిగా ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దక్కిందని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పెంచిన పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమానికి పార్టీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 90 శాతానికి పైగా అమలు చేశారన్నారు. గత ప్రభుత్వంలో పింఛన్ రూ.1000 ఇచ్చేవారని, కానీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో రూ.3 వేలకు పెంచామని తెలిపారు. గత ప్రభుత్వంలో నెలకు రూ.400 కోట్లు పింఛన్ల కోసం కేటాయిస్తే వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో రూ.1950 కోట్లు కేటాయిస్తుందని తెలిపారు. టీడీపీ ప్రభుత్వంలో సొమ్మంతా నీరు చెట్టు పేరుతో ఆ పార్టీ నేతల జేబుల్లోకి వెళ్లిందన్నారు. చంద్రబాబు మోసపూరిత హామీలను ప్రజలు నమ్మవద్దన్నారు. మాట మీద నిలబడే వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అయితే...మోసానికి మారుపేరు చంద్రబాబు అన్నారు. రానున్న ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మనమంతా అండగా ఉండాలన్నారు. 34 సంక్షేమ పథకాలు అమలు చేస్తూ బడుగు, బలహీన వర్గాల వారికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. టీడీపీ పార్టీని బంగాళాఖాతంలో కలపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ గాయం సావిత్రి, పార్టీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, వైఎస్ ఎంపీపీలు కొడమల బెంజి, రుద్రపాటి శోభ, మహిళా అధ్యక్షురాలు కస్తాల బేబి, యూత్ అధ్యక్షుడు భవనం క్రిష్టారెడ్డి, మండల సర్పంచ్ సంఘ అధ్యక్షుడు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, మండల రైతు సంఘ అధ్యక్షులు శ్యామల సాంబిరెడ్డి, ఎంపీడీఓ కె.లలిత, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

**కనిగిరి రూరల్:** పింఛన్ నగదు పెంపుతో అవ్వతాతలకు, అక్క చెల్లమ్మలకు ముందస్తుగా సంక్రాంతి పండుగను సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తెచ్చారని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నూతన పింఛన్లు, పెంచిన పింఛన్ నగదును ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం కమిషనర్ డీవీఎస్ నారాయణరావు, చైర్మన్ అబ్దుల్ గఫార్ అధ్యక్షతన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. పేదోడి కళ్లల్లో అనందం నింపడమే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పనిచేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో 38,020 మందికి రూ.11,47,85,500 కోట్లు అందచేస్తున్నట్లు వివరించారు. మున్సిపల్ చైర్మన్ గఫార్, ఏఎంసీ చైర్మన్ సాల్మన్‌రాజు, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, ఆర్ మాణిక్యరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని సుజాత, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, పండ్ల ఖాదర్, వాసవీ సత్ర సముదాయాల జాతీయ చైర్మన్ దేవకి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు సయ్యద్ రిజ్వానా ఖాలక్, పసుపులేటి దీప, వేల్పుల వెంకటేశ్వర్లు, దేవకి రాజీవ్, దేవరాజ్, తిరుతపయ్య, రామనబోయిన శ్రీను, దాసరి మురళీ, జానీ, జిలానీ, మస్తాన్, చింతం శ్రీను, జి.అబ్రహం లింకన్, ఖాజా, మీరావలి, నాగూర్ బీ, తొగురు పిచ్చయ్య, ఏఎంసీ డైరక్టర్లు, వివిధ కార్పోరేషన్ల డైరక్టర్లు, పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

☛ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దంతులూరి ప్రకాశం అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని పింఛన్లు పంపిణీ చేశారు. టీడీపీ పాలనలో దోచుకోడం.. దాచుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. సొసైటీ చైర్మన్ సంగు సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరాంరెడ్డి, మూలె మాలకొండారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జేసీఎస్ కన్వీనర్లు, సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

☛ పీసీపల్లిలో ఎంపీడీఓ శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని పింఛన్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు అమలు కావాలంటే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరలా సీఎం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అత్యాల జఫన్య, జెడ్పీటీసీ లక్ష్మీ కాంతంరెడ్డి, పాలి జయరాంరెడ్డి, ఒకేరెడ్డి, పార్టీ మండల కన్వీనర్లు జి.బొర్రారెడ్డి, శీలం సుదర్శన్, గుర్ర మాల్యాద్రి చౌదరి, ఏరువ నర్సింహా చౌదరి, వై మోహన్‌రెడ్డి, మేకల మాల్యాద్రి, మహేష్ నాగ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, స్థానిక పార్టీనాయకులు, సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

# 20 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరిక



పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్

**వెలిగండ్ల:** మండలంలోని పి.నాగులవరం పంచాయతీ గుమ్మళ్లకర్ర గ్రామానికి చెందిన 20 కుటుంబాలు టీడీపీని వీడి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ సమక్షంలో మంగళవారం వైఎస్సార్ సీపీలో చేరాయి. పి.నాగులవరం గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు కె.లక్ష్మీనారాయణ, డీలర్ శ్యామల ప్రసాద్‌రెడ్డి, కేసరి వెంకటరెడ్డి, వైస్ సర్పంచ్ రాయళ్ల గురుబ్రహ్మం ఆధ్వర్యంలో గుమ్మళ్లకర్ర గ్రామానికి చెందిన ఎస్సీకాలనీ యూత్ లీడర్ లింగాల రవీంద్రకుమార్, చిన్న వీరయ్య, జె.దాసు, యం బాలయ్య, ఎం రాజేష్, శ్రీకాంత్, ఎం రమేష్, మన్నెపల్లిబాబు, కె.బాబు, రాజు, ఎం ఎలేజర్, కుమ్మరికుంట వెంకటయ్య, జేకే బ్రదర్స్, ఎం మోషె, ఎం వెంకట్, ఎం జార్జి, ఎం చిన జార్జి, ఎల్ మరియదాసు మరికొందరు కనిగిరి వైఎస్సార్ భవన్‌లో ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్సార్ సీపీలోకి చేరగా వారికి పార్టీ కండువా కప్పి వైఎస్సార్‌సీ పీలోకి ఆహ్వానించారు. కనిగిరి పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి , వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు సంగు సుబ్బారెడ్డి, మెడికల్ బోర్డు రాష్ట్ర సభ్యులు పెరుగు మురళీకృష్ణ, బాలయ్య పాల్గొన్నారు.

## బడుగుల అభ్యున్నతే లక్ష్యం

**కనిగిరి రూరల్:** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలను అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం రూ.31 లక్షల విలువైన (డీసెలి ంగ్ వాహనం) రూ.15 లక్షల సబ్సిడీతో ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికులకు బుధవారం ఎమ్మెల్యే చేతుల మీదుగా అందచేశారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కమిషనర్ నారాయణరావు, ఏఎంసీ చైర్మన్ సాల్మన్‌రాజు, వైస్ చైర్మన్లు పులిశాంతి గోవర్ధన్‌రెడ్డి, ఆర్ మాణిక్యరావు, పార్టీ, జేసీఎస్ పట్టణ అధ్యక్షులు రంగనాయకులరెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## వలంటీర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**కందుకూరు:** మున్సిపాలిటీ పరిధిలో ఖాళీగా ఉన్న వలంటీర్ పోస్టులకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఎస్. మనోహర్ మంగళవారం సూచించారు. 4వ వరకు htt p://gramawardrachiva ayam.apgov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. నిబంధనల మేరకు రిజర్వేషన్లు వర్తిస్తాయన్నారు.

## 16 మద్యం బాటిళ్లు స్వాధీనం



సీజ్ చేసిన మద్యాన్ని చూపుతున్న ఎస్సై ఖాదర్ బాషా

**టంగుటూరు:** మండలంలోని ఆలకూరపాడు గ్రామంలో పోకూరి వెంకటేశ్వర్లు అక్రమ మద్యం అమ్ముతుండగా పలు రకాల 180 ఎంఎల్ 16 మద్యం బాటిళ్లు సీజ్ చేసినట్లు ఎస్సై ఖాదర్ బాషా మంగళవారం తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి, కోర్టులో హాజరు పరచనున్నట్లు చెప్పారు. మండలంలో ఎక్కడైనా అక్రమంగా మద్యం విక్రయిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# ప్రజారోగ్య సంరక్షణే ప్రభుత్వ లక్ష్యం



కూచిపూడిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్డులు ప్రదర్శిస్తున్న అధికారులు

**మద్దిపాడు:** ప్రజల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీడీఓ ఎన్.సుదీపా పేర్కొన్నారు. మంగళవారం కూచిపూడి గ్రామంలో ఆరోగ్య సురక్ష రెండో దశ కార్యక్రమంలో భాగంగా హైస్కూల్లో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి సాధారణ, నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ సుదీపా మాట్లాడుతూ.. మండలంలోని ప్రతి కుటుంబంలోని ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్షా పథకం అమలు చేస్తోందన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారులు విజయేంద్ర, రోహిణీరెడ్డి, జి.నరేష్, సీనియర్ అసిస్టెంట్ సుకూర్, మాచేపల్లి హనుమంతరావు, పంచాయతీ కార్యదర్శి గాయత్రి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో వసతులపై పరిశీలన



అంబవరంలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సెక్టార్ అధికారులు

**సీఎస్‌పురం(పామూరు):** పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు త్వరలో జరగనున్న దృష్ట్యా మండలంలోని పలు పోలింగ్ బూత్‌లను సెక్టార్ అధికారులు మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అంబవరం, కొత్తపల్లి, చెన్నపునాయునిపల్లి, వి.బైలు, అయ్యలూరివారిపల్లె కేంద్రాలను సెక్టార్ ఆఫీసర్ రాజాల కొండారెడ్డి, శీలంవారిపల్లి, ఆనికాలపల్లి, నల్లమడుగుల, గుంతచెన్నంపల్లి, పుల్లగూరపల్లి, ఉప్పలపాడు పోలింగ్ కేంద్రాలను సెక్టార్ అధికారి జి.సంజీవి పరిశీలించారు. డీజీపేట, బోయమడుగుల, వెంకటాయచెరువు, కొండబోయినపల్లి పోలింగ్ కేంద్రాలను సెక్టార్ అధికారి ఆర్.శ్రీనివాసులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు, లైట్లు, తాగునీటి వసతి, ఫర్నీచర్, ర్యాంపులు, ప్రహరీలు వంటి సదుపాయాలు ఉన్నాయా, లేదా అనే అంశాలను పరిశీలించినట్లు సెక్టార్ అధికారులు తెలిపారు. ర్యాంపుల నిర్మాణం, తాగునీరు, విద్యుత్ సదుపాయాలను ఎస్ఎంఎఫ్ నిధులను వినియోగించి వెంటనే ఏర్పాటు చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. మరో 10 రోజుల్లో మరోమారు కేంద్రాలను తనిఖీచేస్తామని వారు పేర్కొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



ప్రతిజ్ఞ చేస్తున్న మండల అధికారులు

**మద్దిపూడి:** రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ ఎన్.సుదీపా తెలిపారు. మండలంలోని గుండ్లసముద్రం, రేగలగడ్డ పంచాయతీ ఆవరణంలో మంగళవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆమె మాట్లాడారు. ప్రతిజ్ఞ చేసిన అనంతరం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, మహాత్మాగాంధీ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన క్లాప్ మిత్రలకు సన్మానం చేశారు. కార్యకమంలో మద్దిపూడి సొసైటీ అధ్యక్షుడు బోగసముద్రం విజయభాస్కర్ రెడ్డి, మండల పరిషత్ ఏవో ఎస్‌కే ఖాశింపీరా, సర్పంచ్‌లు వెంకటరత్నం, జి.మరియదాసు, వ్యవసాయాధికారి సీహెచ్ వెంకటేష్, వైద్యాధికారులు సాయి రుచిత, ఏఈ జైపాల్, పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

## ఇంటింటికీ అయోధ్య అక్షతలు



గుడ్లూరులో అక్షతలు పంపిణీ చేస్తున్న రామజన్మ భూమి తీర్థ క్షేత్ర కమిటీ సభ్యులు

**గుడ్లూరు:** అయోధ్య రాముని సన్నిధి నుంచి వచ్చిన పవిత్ర అక్షతలను శ్రీరామ జన్మ భూమి తీర్థ క్షేత్ర మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పంపిణీ చేశారు. ప్రసాదరావు, సుధాకర్, గరటయ్య, అనిష్, లక్ష్మీనారాయణ, ఆర్యవైశ్య వాసవి కమిటీ మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## 58 పింఛన్లు మంజూరు

**పీసీపల్లి:** మండలానికి నూతనంగా 58 పింఛన్లు మంజూరైనట్లు ఎంపీడీఓ శ్రీనివాసులరెడ్డి తెలిపారు. మండలానికి ఇప్పటి వరకు 4848 మందికి పింఛన్లు వస్తుండగా అదనంగా 58 పింఛన్లు మంజూరయ్యాయన్నారు. మొత్తం 4906 పింఛన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 8వ తేదీ వరకు పింఛన్లు పంపిణీ చేస్తామని పేర్కొన్నారు.

# ఉత్సాహంగా ఆడుదాం–ఆంధ్ర పోటీలు



క్రికెట్ టీమ్‌తో వీఆర్‌ఓ లక్ష్మి, కోచ్



సీఎస్‌పురంలో బ్యాడ్మింటన్ పోటీలు



కొండపి ఉన్నత పాఠశాలలో..



పెదపట్టపు పాలెంలో జరుగుతున్న కబడ్డీ పోటీలు



లక్ష్మీనరసాపురంలో కబడ్డీ జట్టుతో ఎంఈఓ, నాయకులు

**కొండపి(సింగరాయకొండ):** కొండపి మండలంలోని 14 గ్రామ సచివాలయాల పరిధిలో మంగళవారం ఆడుదాం–ఆంధ్ర క్రికెట్ పోటీలు నిర్వహించారు. కొండపి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో విద్యార్థినులు క్రికెట్ మ్యాచ్‌లో సత్తా చాటారు. పీడీ రవికిరణ్ పర్యవేక్షించారు.

**సీఎస్‌పురం(పామూరు):** మండలంలోని 15 గ్రామ సచివాలయాల పరిధిలో ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలు ఉత్కంఠగా, ఉత్సాహంగా సాగుతున్నాయి. ఈపోటీలకు పెద్ద సంఖ్యలో క్రీడాకారులు హాజరుకావడంతో పండుగ వాతావరణం నెలకొంది. మండల కేంద్రమైనా సీఎస్‌పురం జడ్పీహెచ్‌ఎస్‌లో మంగళవారం జరిగిన బ్యాట్‌మింటన్, కబడ్డీ ఉత్కంఠగా సాగాయి. కాగా కబడ్డీ, ఖోఖో, క్రికెట్ పోటీలు క్రీడాకారులు, ప్రేక్షకుల్లో ఉత్సాహాన్ని నింపుతున్నాయి. తహసీల్దార్ షేక్.నాగూర్‌మీరా, ఎంపీడీఓ సీహెచ్.రామచంద్రరావు, ఈఓపీఆర్‌డీ కె.సుందరరామయ్య, ఎంఈఓలు జె.ప్రసాదరావు, రాజాల కొండారెడ్డి క్రీడలను పర్యవేక్షిస్తున్నారు. ఆడుదాం ఆంధ్రా పోటీలు గ్రామీణుల్లోని క్రీడానైపుణ్యాన్ని వెలికితీస్తున్నాయన్నారు.

**మండల స్థాయి క్రికెట్ జట్టు ఎంపిక**

**జరుగుమల్లి:** ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీల్లో భాగంగా జరుగుమల్లి సచివాలయ పరిధి నుంచి 16 మందితో క్రికెట్ టీమ్‌ను ఎంపిక చేసినట్లు పీడీ ప్రసాద్ తెలిపారు. మంగళవారం నాలుగు జట్లకు పోటీలు నిర్వహించి, గెలుపొందిన జట్ల నుంచి 8 మంది చొప్పున ఎంపిక చేసినట్లు వివరించారు. మండల స్థాయి జట్టును ఎంపీడీఓ కె.జలజాక్షి, ఎంఈఓ నాగేంద్ర వదన్, వీఆర్వో లక్ష్మి, పాఠశాల హెచ్‌ఎం ఎం.శ్రీనివాసరావు, సచివాలయ కార్యదర్శి రామ్మోహనరావు, పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

**ఉల్లాసంగా కబడ్డీ పోటీలు**

**ఉలవపాడు:** మండల పరిధిలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు హుషారుగా జరుగుతున్నాయి, మంగళవారం అన్ని సచివాలయాల పరిధిలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. 16 సచివాలయాల పరిధిలోని 5 క్రీడా మైదానాలు ఉలవపాడు, కరేడు,పెదపట్టపుపాలెం, చాకిచర్ల, భీమవరం ఉన్నత పాఠశాలల్లో ఈ పోటీలు జరుగుతున్నాయి, ఈ పోటీలలో 16 సచివాలయాలు నుంచి 16 టీంలు విజయం సాధించినట్లు వీఓపీఆర్డీ చెంచమ్మ తెలిపారు. గెలుపొందిన టీంలు మండల స్థాయిలో తలపడతాయన్నారు.

**క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలి**

**పామూరు:** ఆడుదాం ఆంధ్రా పోటీలు క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తాయని ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు, ఎంఈఓ గరికపాటి కరుణకుమారి అన్నారు. మండలంలోని మొత్తం 19 గ్రామ సచివాలయాల పరిధిలో మంగళవారం ఆడుదాం ఆంధ్రా పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. క్రీడలను తహసీల్దార్ ఆవుల సురేష్, ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు, ఈఓపీఆర్డీ కేవల్ శ్రీనివాసరావు, ఎంఈఓ గరికపాటి కరుణకుమారి పర్యవేక్షిస్తున్నారు. మండలంలోని లక్ష్మీనరసాపురంలో కబడ్డీ పోటీలు ఉత్కంఠగా సాగాయి. వాలీబాల్ పోటీలను ఎంఈవో కరుణకుమారి ప్రారంభించారు. సర్పంచ్ మన్నేపల్లి విజయశేఖర్, హెచ్‌ఎం సయ్యద్ ఇసాక్, క్రిష్ణమోహన్, అస్సాన్, క్రీడాకారులు పాల్గొన్నారు.

**క్రీడలను ప్రోత్సహించడమే లక్ష్యం**

**కనిగిరి రూరల్:** గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యమని పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం జరుగుతున్న ఆడుదాం ఆంధ్ర క్రీడలను పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి(బన్నీ), జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పీడీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడా కారుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు ప్రభుత్వం అనేకక్రీడా పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర క్రీడలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నాయకులు దాదిరెడ్డి మాలకొండారెడ్డి, శ్రీహరిరెడ్డి, మిట్టా రమేష్‌రెడ్డి, రాజేంద్ర, పీడీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



క్రీడాకారులతో పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి

# ఓటరు సర్వేపై అప్రమత్తంగా ఉండాలి



ఓటరు సర్వేపై సమీక్ష నిర్వహిస్తున్న ఈఆర్‌ఓ నారదముని

**కొండపి(సింగరాయకొండ):** ఓటరు సర్వేపై సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఈఆర్‌ఓ నారదముని సూచించారు. కొండపి రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం ఓటరు సర్వేపై ఆరు మండలాల తహసీల్దార్లు, రాజకీయ పార్టీల నాయకులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈఆర్‌ఓ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో 2,35,780 ఓట్లు ఉండగా 2,29,390 ఓట్లకు ఆధార్ అనుసంధానమైందని తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం నూరు శాతం పూర్తి కావాల్సి ఉందన్నారు. ఓటు దరఖాస్తులు 1,864 పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఒక్కరికి రెండు చోట్ల ఓటు ఉన్నవారు, ఒకేలా ఫొటోలు ఉన్నవారి జాబితా 1,536 కాగా 642 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. ఓటరు సర్వే సక్రమంగా చేయనివారికి షోకాజ్ నోటీసులు ఇస్తామని హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కొండపి నియోజకవర్గానికి సంబంధించి రైజ్ ఇంజినీరింగ్ కాలేజీలో స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఆరు మండలాల తహసీల్దార్లు, సూపర్‌వైజర్లు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలి



బహుమతులు అందజేస్తున్న మేనేజర్ మురళీకృష్ణ

**పామూరు:** విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ సత్తా చాటాలని స్థానిక ఆంధ్రప్రగతి గ్రామీణబ్యాంకు మేనేజర్ మురళీకృష్ణ అన్నారు. స్థానిక తెలుగుబాప్టిస్ట్ చర్చిలో మంగళవారం సాయంత్రం చర్చి పాస్టర్ ఆర్.జోసఫ్ అధ్యక్షతన క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని నిర్వహించిన ఆటలు పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.